
అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ చేత



# కార్యమునకు పిలవబడెను

ఇంగ్లండ్‌కు మిషనరీగా “రక్షణ యొక్క ద్వారము తెరచుటకు’’ ఎల్డర్ హెబర్ సి. కింబల్‌ను ప్రవక్త జోసఫ్ స్మిత్ పిలిచినప్పుడు (1801–68), ఎల్డర్ కింబల్ అసమర్ధుడననే భావనలచేత వశపరచబడ్డాడు.

“ఓ ప్రభువా,” “నేను నత్తి వాడను, మరియు అటువంటి పని చేయుటకు పూర్తిగా సరిపోను,” అని అతడు వ్రాసాడు.

అయినప్పటికిని, ఎల్డర్ కింబల్ ఆ పిలుపును అంగీకరించాడు: “ఈ పరిగణనలు బాధ్యత బాట నుండి నన్ను ఆటంకపరచలేదు; నా పరలోక తండ్రి యొక్క చిత్తమును నేను గ్రహించిన క్షణము, ఆయన తన సర్వశక్తి చేత నన్ను బలపరుస్తాడని, మరియు నాకు అవసరమైన ప్రతీ అర్హతతో నన్ను అనుగ్రహించునని నమ్ముతూ, నేను అన్ని కష్టనష్టాలను దాటి వెళ్ళాలనే తీర్మానమును నేను భావించాను.”[1]

పూర్తి-కాల మిషనరీ సేవకు పిలవబడిన నా యౌవన సహోదర, సహోదరిలారా, ఎల్డర్ కింబల్ వలె మీరు, “దేవుని సేవ చేయుటకు కోరియున్నారు” (సి మరియు ని 4:3) మరియు మీరు సిద్ధపడియున్నారు మరియు యోగ్యత కలిగియున్నారు, కనుక కార్యమునకు పిలవబడ్డారు.

వృద్ధులైన దంపతులారా, మీరు కొన్ని కారణముల కొరకు కార్యమునకు పిలవబడ్డారు. అయినప్పటికిని, మీరు, సేవ చేయుటకు కోరికను తెచ్చుట మాత్రమే కాదు కాని త్యాగము, ప్రేమ, మరియు అనుభవము యొక్క కాలముల నుండి పొందిన జ్ఞానమును మీ పరలోకమందున్న తండ్రి సత్యము కొరకు వెదకుచున్న తన కుమారులు మరియు కుమార్తెల హృదయాలను తాకుటకు ఉపయోగించగలరు. ఇతరులకు సేవ చేయుట ద్వారా మనము ఆయనకు సేవ చేసేంత వరకు మనము ఎన్నడూ ప్రభువును ప్రేమించలేమని మీరు నేర్చుకొన్నారనుటలో సందేహములేదు.

మిషనరీలుగా సేవ చేయుటకు మీ కోరికలకు విశ్వాసము, మనో నిగ్రహము, ధైర్యము మరియు విశ్వాసము, సంకల్పము మరియు లాఘవము, తీర్మానము మరియు సమర్పణను మీరు చేరుస్తారు. సమర్పించబడిన మిషనరీలు మిషను రంగములో అద్భుతములను తేగలరు.

అధ్యక్షులు జాన్ టేలర్ (1808–87) మిషనరీల యొక్క ముఖ్యమైన లక్షణాలను ఈ విధముగా సంక్షిప్తపరిచారు: “ఈ సువార్త సందేశమును వహించువారిగా ఉండుటకు మనము కోరుకునే విధమైన పురుషులు (మరియు స్త్రీలు, దంపతులు), దేవునియందు విశ్వాసమును కలిగియున్న పురుషులు; వారి మతమునందు విశ్వాసము కలిగియున్న పురుషులు; వారి యాజకత్వమును గౌరవించు పురుషులు; ఎవరియందు దేవుడు విశ్వాసముంచునో ఆ పురుషులు . . . పరిశుద్ధాత్మ మరియు దేవుని యొక్క శక్తి నిండినవారు . . . గౌరవము, న్యాయబుద్ధి, సుగుణము మరియు పరిశుద్ధత నిండిన పురుషులు మనకు కావాలి.”[2]

ప్రభువు ప్రకటించారు:

“ఏలయనగా ఇదిగో పొలము కోతకు సిద్ధముగా ఉన్నది; మరియు తన బలముతో కొడవలితో కోయువాడు, తాను నశింపకుండునట్లు కూర్చుకొనును, అయితే తన ఆత్మకు రక్షణను తెచ్చును;

“విశ్వాసము, నిరీక్షణ, దాతృత్వము మరియు ప్రేమ, ‘దేవుని యొక్క మహిమకు ఏకాగ్రతతో, కార్యము కొరకు అతడిని యోగ్యునిగా చేయును” (సి మరియు ని 4:4–5).

మీ పిలుపు ప్రేరేపణ ద్వారా వచ్చెను. దేవుడు ఎవరిని పిలుచునో, వారిని దేవుడు అర్హునిగా చేయును. ప్రభువు యొక్క ద్రాక్ష తోటలో మీరు ప్రార్థనాపూర్వకంగా సహాయపడినప్పుడు మీరు పరలోకపు సహాయమును పొందుతారు.

సిద్ధాంతము మరియు నిబంధనలలో, కలిగియున్నట్లుగా, ఈ యుగము ప్రారంభములో మిషనరీలకు ప్రభువు ఇచ్చిన అందమైన వాగ్దానము, సిద్ధాంతము మరియు నిబంధనలలో కలిగియున్నట్లుగా, మీ దగును: “మీ ముఖము యెదుట నేను వెళ్ళెదను. నేను మీ కుడి చేతివైపు మరియు మీ ఎడమ చేతివైపు ఉండెదను, మరియు నా ఆత్మ మీ హృదయాలలో ఉండును, మరియు మిమ్మల్ని పైకి వహించుటకు నా దేవదూతలు మీ చుట్టూ ఉంటారు” (సి మరియు ని 84:88).

మీరు సేవ చేసినప్పుడు, మీరు గొప్ప నిత్య జ్ఞాపకాలను మరియు స్నేహాలను నిర్మిస్తారు. మిషను రంగము కంటె ఎక్కువ సమృద్ధియైన సంతోషము యొక్క కోతను ఉత్పత్తి చేయు రంగము దేనిని నేను ఎరుగను.

ఇప్పుడు, ఏ కారణము చేతనైనా మిషను రంగములో వారికి కేటాయించబడిన కాలమును పూర్తి చేయలేని ఎల్డర్లు, సహోదరీలు, మరియు దంపతులు కొరకు ఒక మాట: ప్రభువు మిమ్మల్ని ప్రేమిస్తున్నాడు. మీ త్యాగమును ఆయన అభినందిస్తున్నాడు. మీ నిరాశను ఆయన ఎరిగియున్నాడు.ఇంకా మీరు చేయటానికి ఒక కార్యమును కలిగియున్నాడని తెలుసుకొనుము. సాతాను మరొకవిధంగా మీకు చెప్పనియ్యకుము: కృంగియుండకుము నిరాశ చెందకుము; నిస్పృహ చెందకుము.

సంఘమును నడిపించుటకు నేను పిలవబడిన వెంటనే సర్వసభ్య సమావేశములో నేను గమనించినట్లుగా: “భయపడకుము. దిగులు చెందకుము. భవిష్యత్తు మీ విశ్వాసమువలె ప్రకాశవంతముగా ఉన్నది.”[3] ఆ వాగ్దానము మీ కొరకు నిజముగా నిలిచియున్నది. కనుక మీ విశ్వాసమును కోల్పోవద్దు, ఎందుకనగా ప్రభువు మీయందు విశ్వాసమును కోల్పోలేదు. మీ నిబంధనలను పాటించుము మరియు ముందుకు సాగుము.

ప్రపంచమునకు యేసు క్రీస్తు యొక్క సువార్త అవసరము. మిషనరీ హృదయముతో—మనము ఎక్కడ సేవ చేసినప్పటికిని—ఆయన పరిశుద్ధులందరిని ప్రభువు దీవించును గాక.

**వివరణలు**


1. Heber C. Kimball, in Orson F. Whitney, *Life of Heber C. Kimball*, 3rd ed. (1967), 104.
2. *Teachings of Presidents of the Church: John Taylor* (2001), 73.
3. Thomas S. Monson, “Be of Good Cheer,” *Liahona*, May 2009, 92.


---

**ఈ సందేశమునుండి బోధన**

మనము పూర్తికాల మిషనరీలుగా సేవ చేసినా లేక చేయకపోయినా, మనలో ప్రతిఒక్కరము సువార్తను పంచుకొనుటకు మరియు మన చుట్టూ ఉన్నవారికి సేవ చేయు అవకాశమును కలిగియున్నాము. ఈ విషయముపై ఇటీవల సర్వసభ్య సమావేశములో పన్నెండు మంది అపొస్తలుల కోరము యొక్క ఎల్డర్ డాల్లిన్ హెచ్. ఓక్స్ చేత “పునఃస్థాపించబడిన సువార్తను పంచుకొనుట” వంటి దానితో జతపరచుటకు ఆలోచించుము. మీరు బోధించువారితో “దేవుడు ఎవరిని పిలుచునో, వారిని దేవుడు అర్హునిగా చేయును” వాక్యభాగమును కూడ మీరు చర్చించవచ్చును. మిషనరీ కార్యము మరియు వారి పిలుపులందు వారికి దేవుడు సహాయపడుటను వారు ఏవిధంగా భావించారు? వారి కుటుంబము, స్నేహితులు, మరియు పొరుగువారితో సువార్తను ఎలా పంచుకోవాలో తెలుసుకొనుటకు బలము మరియు ప్రేరేపణ కొరకు ప్రార్థించమని మీరు బోధించువారిని మీరు ఆహ్వానించవచ్చు.

## యువత

# టాగ్ లేకుండా ఒక మిషనరీ

కిర్స్టి ఆరావ్ చేత

కళాశాలలో నేను ఒక విషయముపై వ్యతిరేకించు అంశాలను పంచుకొనుట నుండి ఒకరిని భయపెట్టగల వ్యక్తిత్వమును కలిగియున్న ఉపాధ్యాయుని కలిగియున్నాను. ఒకరోజు నేను కడవరి దిన పరిశుద్ధ మిషనరీల విషయానికి వచ్చాము. అతడి ప్రశ్నలకు నేను జవాబివ్వగలనని నేనెరుగుదును, కాని నేనివ్వ కూడదని నేను భావించాను. కనుక ఆ సమయములో అతడిని తృప్తిపరచుటకు తగినంత మాత్రమే నేను చెప్పాను.

తరువాత కొన్ని వారములు మా సంబాషణ గురించి నేను ఆలోచించకుండా ఉండలేకపోయాను. చివరకు, మిషనరీ కార్యము గురించి గుర్తించబడిన కొన్ని వాక్య భాగములు గల మోర్మన్ గ్రంథమును అతడికివ్వాలనే ఒక ఆలోచిన నాకు కలిగింది. ఆ ఆలోచన నాకు భయం కలిగించింది, కాని అది కొనసాగింది. అది నేను అనుసరించవలసిన ఒక ప్రేరేపణ అని నేను ఎరుగుదును.

రెండు నెలల తరువాత, నేను మోర్మన్ గ్రంథమును సిద్ధపరిచాను. రోజంతా నేను ఆ పుస్తకము నా బ్యాగులో ఒక రంధ్రమును మండిస్తున్నట్లుగా నేను భావించాను. శీతాకాలపు విశ్రాంతి కొరకు నేను వెళ్ళినప్పుడు, అతడికి ఇవ్వటానికి నాకు తీసుకొను మూడు సెకన్లు, నా జీవితంలో మిక్కిలి భయము కలిగించే క్షణము.

తిరిగి వచ్చాక, అతడి తరగతి గదిని నేను దాటాను కాని లోపలికి వెళ్ళటానికి భయపడ్డాను. తరువాత అతడు నన్ను పిలవటం నేను విన్నాను మరియు అతడు ఒక కార్డు ఇచ్చాడు. నేను దానిని హాలులో చదివాను. అతడు నేను గుర్తించిన లేఖన భాగములను "సుదీర్ఘంగా" చదివానని అతడు వ్రాసాడు, మరియు నా విశ్వాసము వెనుక గల కొన్ని కారణాలను అతడు చూడసాగాడు.

ఇప్పుడు సువార్తను పంచుకొనుటకు నేను ఉత్తేజపడుచున్నాను, మరియు త్వరలో ఒక మిషనుపై నా పరలోక తండ్రికి సేవ చేయుటకు నేను ఇంకా ఎక్కువ ఉత్సాహపడుచున్నాను.

© 2017 by Intellectual Reserve, Inc. చే అన్ని హక్కులు కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము 6/16. అనువాద ఆమోదము6/16.
Translation of *First Presidency Message, June 2017* యొక్క అనువాదము. Telugu. 97926 421

# నిబంధనలు పాటించుట ద్వారా యాజకత్వపు శక్తి

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

*ప్రార్థనాపూర్వకముగా ఈ విషయములను చదివి, దేనిని పంచుకోవాలో తెలుసుకొనుటకు ప్రేరేపణ కొరకు వెదకండి. ఉపశమన సమాజము యొక్క ఉద్దేశమును గ్రహించుట నిత్యజీవము యొక్క దీవెనల కొరకు దేవుని యొక్క కుమార్తెలను ఎలా సిద్ధపరచును?*

"మన పరిస్థితి ఏదైనప్పటికిని, 'యాజకత్వపు శక్తి యొక్క బలము ద్వారా దీవించబడి' ప్రతీ గడియా మనము జీవించాలని . . . అందరికీ నా సందేశము," అని పన్నెండు మంది అపొస్తులుల కోరము యొక్క ఎల్డర్ నీల్ ఎ. ఆండర్సన్ చెప్పారు.

". . . యాజకత్వపు విధులందు మీరు యోగ్యతగా పాల్గొన్నప్పుడు, ప్రభువు మీకు గొప్ప బలము, శాంతి, మరియు నిత్య అవలోకనము ఇస్తారు. మీ స్థితి ఏదైనప్పటికిని, మీ గృహము 'యాజకత్వపు అధికారము యొక్క బలము చేత దీవించబడును.'"[1]

మన జీవితాలలోనికి మనము యాజకత్వ శక్తిని ఎలా ఆహ్వానించవచ్చును? "బాప్తీస్మపు నీళ్లలో ప్రవేశించి, తరువాత ప్రభువు యొక్క మందిరములో వారి ఎండోమెంట్‌ను పొందిన వారు గొప్ప, అద్భుతమైన దీవెనలకు అర్హులు. ఎండోమెంట్ వాస్తవముగా శక్తి యొక్క వరము . . . (మరియు) మన పరలోకమందున్న తండ్రి తన శక్తితో ఔదార్యముగా ఉన్నాడు." స్త్రీలు మరియు పురుషులు ఇరువురు దేవాలయములో" అదే శక్తితో అధికారమివ్వబడ్డారు, "దాని నిర్వచనము యాజకత్వ అధికారము,"[2] అని పన్నెండు మంది అపొస్తులుల కోరము యొక్క ఎల్డర్ ఎమ్. రస్సెల్ బల్లార్డ్ మనకు గుర్తు చేస్తున్నారు.[2]

ఉపశమన సమాజ ప్రధాన అధ్యక్షురాలు లిండా కె. బర్టన్ చెప్పారు: "మన కుటుంబాలు మరియు గృహాలలో ఉండాలని మనమందరము కోరుకునేది యాజకత్వ అధికారము కనుక, మన జీవితాలలో ఆ శక్తిని ఆహ్వానించుటకు మనము దేనిని చేయాల్సిన అవసరమున్నది? వ్యక్తిగత నీతి యాజకత్వపు అధికారమును కలిగియుండుటకు అత్యవసరము."[3]

"ప్రభువు యెదుట మనల్ని మనము వినయముగా సమర్పించుకొని, మరియు మనకు బోధించమని ఆయనను అడిగిన యెడల, ఆయన శక్తిని మనము చేరుకొనుటను ఎలా వృద్ధి చేయాలో ఆయన మనకు చూపిస్తారు," అని పన్నెండు మంది అపొస్తులుల కోరము యొక్క అధ్యక్షులైన అధ్యక్షులు రస్సెల్ ఎమ్. నెల్సన్ చెప్పారు.[4]

## *అదనపు లేఖనాలు మరియు సమాచారము*

1 నీఫై 14:14; సిద్ధాంతము మరియు నిబంధనలు 121:36; 132:20; reliefsociety.lds.org

**వివరణలు**

1. Neil L. Andersen, "Power in the Priesthood," *Liahona,* Nov. 2013, 92, 95.
2. M. Russell Ballard, "Men and Women and Priesthood Power," *Liahona,* Sept. 2014, 36.
3. Linda K. Burton, "Priesthood Power—Available to All," *Liahona,* June 2014, 21.
4. Russell M. Nelson, "The Price of Priesthood Power," *Liahona,* May 2016, 69.

### *దీనిని ఆలోచించుము*

మన నిబంధనలు పాటించుట ఏవిధంగా మనల్ని యాజకత్వ శక్తితో దీవించును?

© 2017 చే Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము 6/16. అనువాద ఆమోదము 6/16. Translation of *Visiting Teaching Message, June 2017* యొక్క అనువాదము. Telugu. 97926 421